క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

రఘునాథపల్లి: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మండల కేంద్రంలోని మహాదేవస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ అన్నారు. బుధవారం అమావాస్యను పురస్కరించుకొని ఆలయ చైర్మన్ ఉపేందర్–రేణుక దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్ఛారణాలతో ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, వేదకుమార్, చిరంజీవి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీడ్‌బాల్స్ వెదజల్లిన వాసవి క్లబ్ సభ్యులు

లింగాలఘణపురం: హైదరాబాద్–వరంగల్ హైవేపై కళ్లెం సమీపంలో బుధవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్‌ను వెదజల్లారు. ఇటీవల నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో తయారు చేయించిన 5వేల సీడ్ బాల్స్‌ను వాసవి క్లబ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రహదారులకు ఇరువైపులా వెదజల్లారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దారం అశోక్, శివరామకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌ఎల్‌టీఏ ఆవిర్భావ దినోత్సవం

జనగామ రూరల్: రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సిరికొండ కుమారస్వామి మాట్లాడుతూ.. ఈమధ్య జరిగిన పదోన్నతుల్లో మిగిలిపోయిన భాషాపండితులకు ప్రమోషన్ ఇప్పించేందుకు రాష్ట్ర నాయకత్వం ప్రయత్నాలు చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పూట్ల శ్రీనివాసచారి, లక్ష్మణ్ బాబు, రామమూర్తి, గోపికిషన్, శేషుకుమార్, సునీత, వసంత, సరళాదేవి, క్రిష్ణమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్టు

దేవరుప్పుల: వ్యవసాయ సాగు పరికరాల చోరీకి పాల్పడిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. ఎస్సై బుధవారం వెల్లడించిన వివరాల ప్రకారం.. మండలంలోని సీతారాంపురానికి చెందిన రైతు వన్నెకాల భీమేష్ తన వ్యవసాయ బావి వద్ద పొలం దున్నకం చేపట్టిన పరికరాలు (ట్రాక్టర్ కేజ్‌వీల్స్) ఉంచారు. వీటిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన విషయమై ఇటీవల ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు. ఈ క్రమంలో జనగామ– సూర్యాపేట రహదారి గొల్లపల్లి పరిధిలో బుధవారం వాహనాల తనిఖీ చేపట్టాగా.. టాటా ఏస్ ట్రాలీలో కామారెడ్డిగూడేనికి చెందిన తీగల సురేశ్ తను అపహరించిన ట్రాక్టర్ కేజ్ వీల్స్‌ను విక్రయించడానికి తీసుకెళ్తున్నట్టు గుర్తించారు. దీంతో టాటాఏస్ వాహనంతోపాటు, వ్యవసాయ పరికరాలను స్వాధీనం చేసుకొని సురేశ్‌ను జనగామ కోర్టుకు తరలించారు. దీంతో అతనికి రిమాండు విధించినట్లు ఎస్సై తెలిపారు.

బైక్ దొంగ..

స్టేషన్‌ఘన్‌పూర్: బైక్‌ను దొంగిలించిన కేసులో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన చత్రం జంగడే అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ వేణు, ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. బుధవారం వారు విలేకర్లకు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఘన్‌పూర్‌కు చెందిన వంగ రమేశ్‌కు చెందిన గ్లామర్ బైక్ మంగళవారం అపహరణకు గురైంది. దీంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వినయ్‌కుమార్ బుధవారం ఘన్‌పూర్‌లో వెహికిల్ చెక్ చేస్తుండగా జంగడే అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించారు. అతడు గ్లామర్ బైక్‌ను దొంగిలించి తీసుకువెళ్తున్న విషయాన్ని గుర్తించి అరెస్టు చేసి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి రిమాండ్ చేసినట్లు సీఐ తెలిపారు.

సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని అధిగమించాలి

నర్మెట: సభ్యత్వ నమోదులో లక్ష్యాన్ని అధిగమించాలని బీజేపీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ కన్వీనర్, జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు, మండల శాఖ అధ్యక్షుడు రంగు మురళి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఇంటింటి నమోదు కార్యక్రమంలో కార్యకర్తలతో కలసి పాల్గొన్న వారు మాట్లాడారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి ఒక్కో బూత్ స్థాయిలో రెండు వందలకు మించి సభ్యత్వాలను నమోదు చేయించాలన్నారు. పండ్ల అవినాశ్, బైరగోని ఆంజనేయులు, మెతుకు సిద్దులు, పాతూరి నారాయణ రెడ్డి, ప్రభాకర్, పెద్దాపురం పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

బచ్చన్నపేట: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం లాంటిదని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పెన్నిధి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న తాటి భవ్య కుటుంబ సభ్యులకు రూ.21 వేల ఎల్‌ఓసీని వైద్య ఖర్చుల నిమిత్తం బుధవారం అందజేశారు.

జనగామ:శ్రీనగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలు



జనగామ:కురుమవాడలో అంగరంగ వైభవంగా వేడుకలు



ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

పూలతో దేవుళ్లను పూజించడం ఆనవాయితీ.. కానీ, తెలంగాణ సంస్కృతి ప్రకారం పూలనే పూజించే వేడుక బతుకమ్మ. ఈనేపథ్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా ఎంగిలిపూలను బతుకమ్మగా పేర్చి పూజించిన మహిళలు, యువతులు చెరువుగట్టుకు వెళ్లి ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఊరిచెరువు, నీటి కొలనుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి, వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



దేవరుప్పులలో బతుకమ్మలతో మహిళలు



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో..



జనగామ: 27వ వార్డు రెడ్డి స్ట్రీట్‌లో..



జనగామ: బాలాజీనగర్‌లో..



కొడకండ్లలో బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు



నర్మెట: బతుకమ్మలతో బయలు దేరిన మహిళలు



కొడవటూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ చెరువు కట్ట వద్ద..



లింగాలఘణపురం: మండల కేంద్రంలో ..



పాలకుర్తి టౌన్: మంచుప్పులలో వర్షంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జఫర్‌గఢ్‌లోని రామాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు

జఫర్‌గఢ్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన జఫర్‌గఢ్‌లో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు చిట్టిమళ్ల కృష్ణమూర్తి, సంఘం మండల అధ్యక్షుడు రేవూరి రమేశ్ మాట్లాడుతూ.. ప్రతి నెల అమావాస్య రోజున అన్నదానం నిర్వహించాలని మండల ఆర్యవైశ్యులు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొనగిరి శ్రవణ్‌కుమార్, కోశాధికారి రమేశ్, టౌన్ అధ్యక్షుడు యుగంధర్, రామన్న, అశోక్, రాజయ్య, రాజ్‌కుమార్, సోమన్న, సోమేశ్వర్, మణికాంత్, రమేశ్, హరిశంకర్, సుధీర్ పాల్గొన్నారు.

అనుమానాస్పద వ్యక్తుల సమాచారమివ్వండి

రఘునాథపల్లి: గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారమివ్వాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బతుకమ్మ ఆడేందుకు, షాపింగ్ చేసేందుకు వెళ్లే రద్దీ సమయాల్లో చైన్ స్నాచర్లు, పిక్ పాకెటర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఊర్లకు వెళ్లే వారు ఇళ్లకు పకడ్బందీగా తాళాలు వేసి, బంగారు ఆభరణాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

నల్లా నర్సింహులు ఆశయాలు కొనసాగించాలి



నర్సింహులుకు నివాళులర్పిస్తున్న నాయకులు



కడవెండిలో..

జనగామ రూరల్/దేవరుప్పుల/పాలకుర్తి టౌన్: తెలంగాణ పోరాట యోధుడు నల్లా నర్సింహులు ఆశయాలను కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. బుధవారం నర్సింహులు జయంతి సందర్భంగా సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ.. విస్నూర్ రాంచంద్రారెడ్డి, జానమ్మల ఆగడాలకు అడ్డుకట్టు వేసి ప్రజలను చైతన్య వంతం చేసి పోరాడిన నిప్పుకనిక నర్సింహులు అన్నారు. పోరాట యోధుడి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుర్రం మధు, వెంకటాద్రి, సుదర్శన్, సఖి, మీనా తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. పోపా ఆధ్వర్యంలో నివాళులర్పించారు. దొర్నాల వెంకటేశ్వర్లు, నల్లా నర్సింహులు మనవడు డాక్టర్ శ్రీనివాస్, దయాకర్, పరమేశ్వర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తోకల చిరంజీవి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పాలకుర్తి టౌన్‌లో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా గుమ్మడిరాజుల సాంబయ్య తదితరులు నివాళులర్పించారు.

ఉద్యోగులకు బదిలీ, విరమణ సాధారణం

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, విరమణలు తప్పవని, నిజాయితీతో పనిచేసేవారికి సరైన గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓ విజయశ్రీ అన్నారు. మండలంలోని శివునిపల్లి గ్రామ పంచాయతీలో నలభై సంవత్సరాలుగా బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న వేముల లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ పొందగా జీపీ కార్యాలయంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణను ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీలు, ఆశలు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నలభై సంవత్సరాలుగా శివునిపల్లి బిల్‌కలెక్టర్‌గా పనిచేశానని, సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ సుమలత, నాయకులు చిగురు విజయ్‌కుమార్, మేకల మల్లేశం, తోట రమేశ్, రావుల ఏడుకొండలు, కిషోర్‌కుమార్, అమరేందర్, గోరంతల రాజు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న ఎంపీడీఓ

ఉపాధి హామీ పనులతో ఆర్థిక భరోసా



మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ చైతన్య

స్టేషన్‌ఘన్‌పూర్: జాతీయ ఉపాధి హామీ గ్రామీణ పథకం పనులతో ప్రజలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఎంపీడీఓ విజయశ్రీ అన్నారు. ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఈజీఎస్ గ్రామసభను నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి చుక్క లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎంపీడీఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జూనియర్ అసిస్టెంట్లు మంజుల, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలో అర్హత కలిగిన వారందరూ ఈజీఎస్ పనులను వినియోగించుకోవాలని ఎంపీడీఓ మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని ప్రత్యేక అధికారులతో కలిసి మాట్లాడారు. ప్రతి పల్లె పరిశుభ్రంగా ఉండాలని అందుకు పంచాయతీ సిబ్బంది నిత్యం విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. జీపీ సిబ్బందిని నిత్యం పనులను చేయించడానికి కార్యదర్శులు నిబద్ధతతో పని చేయాలని అన్నారు. ప్రతి రోజు రెండు పూటలా పారిశుద్ధ్య పనులు చేయించాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఇంటి, నల్లా పన్నులను వంద శాతం ప్రజలు సకాలంలో చెల్లించాలని అన్నారు. అనంతరం జీపీ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు.

కార్మికులకు సత్కారం

జనగామ: గాంధీ జయంతిని పురస్కరించుకుని 'స్వచ్ఛత' కార్యక్రమంలో భాగంగా జనగామ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో గురువారం డిపో మేనేజర్ స్వాతి ఆధ్వర్యాన స్వీపర్లను జన విజ్ఞాన వేదిక బాధ్యులు సన్మానించారు. డీఎం మాట్లాడుతూ ఆర్టీసీ క్యూ ఆర్ కోడ్‌ను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి ఉమాదేవి, నాయకులు శ్రీనివాసరావు, బాలరాజు, డాక్టర్ వంశీ, సూపరింటెండెంట్ యాదమణిరావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, యాకయ్య, టీబీఎస్.రెడ్డి పాల్గొన్నారు.

పురపాలికలో..

పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. చైర్‌పర్సన్ పి.జమున, కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, మల్లిగారి మధు తదితరులు పాల్గొన్నారు.



సత్కారం పొందిన మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, ఆర్టీసీ కార్మికులు

గాంధీజీకి ఘననివాళి

గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వాడవాడలా వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో గాంధీజీ సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య ప్రతినిధులు



పూలమాల వేస్తున్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



జనగామ: గాంధీజీకి నివాళులర్పించిన అనంతరం వృద్ధులతో మాట్లాడుతున్న జడ్జి సుచరిత



దేవరుప్పుల కాంగ్రెస్ కార్యాలయంలో..



కొడకండ్ల: నివాళులర్పిస్తున్న సురేష్‌నాయక్



జఫర్‌గఢ్: పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



నర్మెట పోలీస్ స్టేషన్‌లో..



బచ్చన్నపేట: గాంధీ చిత్రపటానికి పూల మాల వేస్తున్న నూకల బాల్‌రెడ్డి



పాలకుర్తి: ముత్తారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



తరిగొప్పులలో వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



ఘన్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి తదితరులు



లింగాలఘణపురం: కుందారంలో నివాళులర్పిస్తున్న నాయకులు



జనగామ:గాంధీకి నివాళులర్పిస్తున్న ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్



రఘునాథపల్లి: కంచనపల్లిలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు